క్లుప్తంగా

యాదాద్రిలో వైభవంగా కుంకుమార్చన



అమ్మవారికి కుంకుమార్చన నిర్వహిస్తున్న ఆచార్యులు

యాదగిరిగుట్ట: శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో అమ్మవారికి కుంకుమార్చన వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రావణ శుక్రవారం కావడంతో అమ్మవారిని ప్రథమ ప్రాకార మండపంలో అధిష్టించి, పాంచరాత్ర ఆగమ శాస్త్రనుసారంగా పూజలు జరిపించారు. అనంతరం కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ గీతారెడ్డి, ప్రధానార్చకులు, అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన భజన కళాకారులు అష్టభుజి ప్రాకార మండపంలో హరినామ సంకీర్తన ఆలపించారు.

శ్రీస్వామికి బంగారు ఆభరణాల బహూకరణ

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి హైదరాబాద్‌కు చెందిన టి.లక్ష్మీ కృష్ణమూర్తి బంగారు ఆభరణాలను బహూకరించారు. శ్రీస్వామి వారిని కుటుంబసభ్యులతో కలిసి ఆయన శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం వారు 15గ్రాముల 2 పుస్తెలు, 17 గ్రాముల 2 మంగళ సూత్రాలు, 5గ్రాముల ముత్యాలమాలను ముఖ మండపంలో ఆలయ ఈఓ గీతారెడ్డికి అందజేశారు. వీటిని శ్రీస్వామి కైంకర్యాల్లో వినియోగించాలని వారు కోరారు.

అన్నదానానికి విరాళం

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి అన్నదానానికి భక్తులు శుక్రవారం శ్రీస్వామిని దర్శించుకున్న అనంతరం విరాళాలు అందజేశారు. హైదాబాద్‌కు చెందిన గురజాల శ్యాంరావు రూ.1లక్ష చెక్కు, టంగుటూరి వెంకట లక్ష్మీనారాయణ రూ.50,116, రూ.25,116, రూ.25,116ల నగదును ఈఓ గీతారెడ్డికి అందజేశారు.

కొనసాగుతున్న దీక్ష

భువనగిరిటౌన్ : వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్ష శుక్రవారం కొనసాగింది. దీక్షలో భాగంగా ఏఎన్ఎంలు కళ్ల గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, యూనియన్ జిల్లా నాయకురాల్లు ధనమ్మ, నాగలక్ష్మి, నాగమణి, చంద్ర, ఇందిరా, శోభ, కవిత పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత

బొమ్మలరామారం : మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామంలో గల శ్రీ సాయిధామం ఆశ్రమంలో మాత శుకవాణి వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలో గల పాఠశాల విద్యార్థులకు ఆశ్రమ పీఠాధిపతి రామానంద ప్రభూజీ క్రీడా సామగ్రి, 100 యోగా మ్యాట్‌లు, కళ్లద్దాలు అందజేశారు. ఆశ్రమ సేవకులకు దుప్పట్లు అందజేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ జ్ఞాన ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యాయులు, ఆశ్రమ సేవకులు పాల్గొన్నారు.

డీఈ లక్ష్మణ్‌కు సన్మానం

భువనగిరిటౌన్ : పట్టణకేంద్రంలో మిషన్ భగీరథ డీఈ దాస్యం లక్ష్మణ్ పదవీ విరణ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ఉద్యోగ సంఘం నాయకులు సన్మానించారు.

దోర్నం దశరథకు..

మోత్కూరు : పట్టణంలోని అంగడీ బజార్ ప్రాథమిక పాఠశాలలో స్వీపర్‌గా పని చేసి పదవీ విరమణ పొందిన దోర్నం దశరథని శుక్రవారం ఘనంగా సన్మానించారు. కా ర్య క్ర మంలో ఎంఈఓ వీపూరి శ్రీధర్ , పాఠశా ల ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి, అరుణాదేవి, లలిత, సౌజన్య పాల్గొన్నారు.

బీసీబంధు ఇవ్వాలి

ఆలేరురూరల్ : అర్హులందరికీ బీసీబంధు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడు పేరపు రాములు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బీసీ పథకం బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తున్నారని, అధికారులు సమగ్ర విచారణ చేయడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కమ్మంపల్లి శ్రీరా ములు, వెంకటచారి, ఉప్పలయ్య, స్వామి, సత్తయ్య, సిద్దులు, లక్ష్మణ్, రాంనర్సయ్య పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రాజాపేట : మండలానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, బీఆర్ఎస్ యూత్ విభాగం అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్, మాజీ సర్పంచ్ నరేందర్, హరినాథ్, కటుకం వెంకటేశం, సిద్దిరాములు, రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

మోత్కూరు: మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్ల బావి–కొండాపురం రోడ్డు వెంట దుర్గమ్మ ఆలయం వరకు తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ సహకారంతో శుక్రవారం విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యేకు కౌన్సిలర్ విజయరరమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

తప్పుల్లేని ఓటరు జాబితాకు సహకరించాలి

ఆలేరురూరల్ : తప్పుల్లేని ఓటరు జాబితాకు రాజకీయ నాయకులు సహకరించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 19 వరకు ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మీసేవా కేంద్రాల ద్వారా మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుండె సంపత్, పత్తి వెంకటేష్, నవీన్‌కుమార్, సర్పంచ్ బక్క రాంప్రసాద్, కర్రె అజయ్, వెంకటేశ్వర్లు, రమేష్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : పారదర్శకంగా ఓటరు జాబితాను రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు నాయకులు సహకరించాలని తహసీల్దారు శ్రీనివాసరావు అన్నారు. గు ర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పొలగొని వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగిర్తి మల్లేష్, సీపీఎం, సీపిఐ మండల కార్యదర్శులు ర్యాకల శ్రీశైలం, అన్నెమైన వెంకటేష్, మోటే గట్టయ్య, బోనంకూర మల్లేష్, భారతమ్మ, పున్నమ్మ పాల్గొన్నారు.

గుండాల : తప్పులు లేని ఓటరు జాబితాకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని తహసీల్దార్ జాల కుమారి అన్నారు. . శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు జాబితాపై రాజకీయ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డీటీ శ్రీనివాస్, నాయకులు కె.రాములు, శోభన్‌బాబు, దయాకర్, శ్రీకాంత్, రామచంద్రయ్య, రమేష్, ఎంఆర్ఐ వెంకటేశ్వర్లు తదితరులున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఈవీఎం, వీవీ ప్యాడ్‌లపై ఓటు వేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో చిందం వరలక్ష్మి, సుశీల, తూనం రమేష్, గోపాల్‌దాస్ భిక్షమమ్మ, పిట్టల హేమలత, రావుల మల్లేష్ పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం): ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, నమోదుకు అన్నిరాజకీయ పార్టీలు సహకరించాలని తహసీల్దార్ ఆడెపు అండాలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో సీనీయర్ అసిస్టెంట్ పాండు, డీటీ శేఖర్, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి, బొబ్బల ఇంద్రారెడ్డి, కోరె భిక్షపతి, రమేష్ గౌడ్, జల్లి రాములు, వేముల భిక్షం పాల్గొన్నారు.



గుండాల : సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ జాలకుమారి

ప్రత్యేక ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి: ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గుగులోత్ దేశ్యా నాయక్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో మండల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌లలో శనివారం, ఆదివారం నిర్వహించనున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వీరాబాయి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కేసీఆర్ పాలనలో అన్నివర్గాలకు సమన్యాయం

రామన్నపేట : కేసీఆర్ పాలనలో అన్నివర్గాలకు సమన్యాయం జరుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన వివిధపార్టీల నాయకులు శుక్రవారం ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో గ్రామాలు పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందాయన్నారు. బీసీబంధు కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ దశల వారీగా రూ. లక్ష ఆర్థికసాయం అందిస్తామన్నారు. పార్టీలో చేరినవారిలో ఉయ్యాల సాయిబాబు, తాళ్ల క్రాంతి, కూనూరు లింగస్వామి, మేకల రాములు, మాదాసు నర్సింహ, బొడ్డు అజయ్, మహేష్, బూడిద వీరస్వామి, చెరుకు కిరణ్, చిత్తలూరి మహేష్, మామిండ్ల ప్రవీన్, నరేష్ ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గాదె పారిజాత ముకుందం, మామిండ్ల అశోక్, మామిడి పాండురెడ్డి, ఉడతల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయండి : అదనపు కలెక్టర్

భువనగిరిటౌన్ : సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నిర్దేశిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్‌హాల్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఉపాధిహామీ, హరితహారం, పంచాయతీ భవనాల నిర్మాణం, ఆసరా పింఛన్లపై సమీక్షించారు. ఎంపీడీఓలు ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకొని ప్రభుత్వ భూములు, రహదారుల వెంట మొక్కలు నాటాలని ఆదేశించారు. వైకుంఠధామాలు, డంపింగ్ బయో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో 2,115 ఎకరాలలో పండ్ల తోటలు పెంచాలన్నది లక్ష్యమని, ఇప్పటివరకు 1152 ఎకరాలకు సంబంధించి రైతులను గుర్తించినట్లు చెప్పారు. మిగతా 962 ఎకరాల్లో వారంలోగా గుర్తించాలని ఆదేశించారు. వైకుంఠధామాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, పంచాయతీ భవనాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఉపాధి కూలీలకు వేతన ఖాతాకు ఆధార్ నంబర్ అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. ఇంకా 33 బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయవలసి ఉందని, వారంలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అమృత వాటిక నిర్మాణానికి మట్టి సేకరణ

రామన్నపేట : అమర జవాన్ల స్మారకార్థం ఢిల్లీలో నిర్మించ తలపెట్టిన అమృత వాటిక నిర్మాణం కోసం శుక్రవారం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ శివకుమార్ ఇంటి నుంచి బీజేపీ నాయకులు మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య మాట్లాడుతూ మండలంలోని స్వాతంత్ర్య సమర యోధులు, సైనికుల కుటుంబాల నుంచి మట్టిని సేకరించి ఢిల్లీకి పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వనం అంజయ్య, దావనూరి వెంకటేష్, శానగొండ మల్లికార్జున్, ముగ్గు నర్సింహ, శ్రీనివాస్, సుర్వి హరిబాబు, మహేష్, గణేష్, శంకర్ పాల్గొన్నారు.

భారతదేశ భద్రత బీజేపీతోనే సాధ్యం

చౌటుప్పల్ : భారతదేశ భద్రత బీజేపీతోనే సాధ్యమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలో నా దేశం – నా మట్టి కార్యక్రమంలో భాగంగా మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు ఊడుగు వెంకటేశం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, బత్తుల జంగయ్య, ఊడుగు యాదయ్య, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కాసుల వెంకటేశం, బడుగు కృష్ణ, కడారి అయిలయ్య, పల్లె వెంకట్‌రెడ్డి, ఎర్ర నర్సింహ, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, కొండూరు దుర్గయ్య, పర్నె అంజిరెడ్డి, బాతరాజు లింగస్వామి, బుడ్డ సురేష్, నరేష్ పాల్గొన్నారు.



చౌటుప్పల్ : లింగోజిగూడెంలో మట్టిని సేకరిస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : వలిగొండ మండలకేంద్రంలో బీజేపీ మండలకమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికీ మట్టి సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ కృష్ణ,నాగేళ్లి సుధాకర్ గౌడ్,మారోజు అనిల్ కుమార్ ,మైసోల్ల మత్యగిరి, బోల్ల సుదర్శన్, బచ్చు శ్రీనివాస్,బుంగమట్ల మహేష్, ఎర్రబోలు జంగయ్య, మైసోల్ల రామనర్సు, పిన్నంటి నరేందర్ రెడ్డి, మైసోల్ల మత్స్యగిరి, కుంభం మహేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం

భువనగిరిటౌన్ : ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. శుక్రవారం వలిగొండ మండలం సింగన్నగూడెంలో పెరుగుతున్న ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు నిత్యావసర ధరలు ఆకాశన్నటుతున్నాయన్నారు. మహిళలపై కుల, మత ఘర్షణలు లైంగిక దాడులను కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, శాఖ కార్యదర్శి చింతల శివ,సభ్యులు మన్నే రమేష్, కడమంచి దేవేందర్, పెదపోల శివ, గంధమల రేణుక, గద్ద శ్యామల, లక్ష్మి, యాదమ్మ,నర్సంహ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలు

మోత్కూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని సీపీఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పాలడుగు గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వడ్డేపల్లి లక్ష్మణ్, చింతకింది లక్ష్మి, ఇటికాల నర్సింహ చారి, వెండి మాధవి, లక్ష్మి, వెండి కళమ్మ, దడిపల్లి నవనీత, గంటేపాక బుచ్చిరాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిటౌన్: నిరసన ప్రదర్శన చేస్తున్న సీపీఎం నాయకులు

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

భువనగిరి : ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శ వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు అన్నారు. వలిగొండ మండలంలోని పహిల్వాన్ పురం, టేకులసోమవారం, దాసిరెడ్డిగూడెం, వర్కట్ పెల్లి, సంగం, గొల్లపెల్లి గ్రామాల్లో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సిర్పంగి స్వామి, శ్రీశైలం రెడ్డి,రామచంద్రం, జంగయ్య, రవీందర్ రెడ్డి,బుచ్చిరెడ్డి, నగేష్, స్వామి, కృష పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): అర్హులకే సంక్షేమ పథకాలు అందజేయాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీ బంధు, గృహలక్ష్మి పథకానికి ఎటువంటి షరుతులు లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు. గ్రామాల్లో అధికార పార్టీ నాయకుల జోక్యంతో ప్రభుత్వ పథకాలు పక్కదారి పడుతున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, గోవర్దన్, సత్యనారాయణరెడ్డి, బీరయ్య, మల్లయ్య, ఐలయ్య, సోమయ్య పాల్గొన్నారు.



మోత్కూరు : పాలడుగులో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

చౌటుప్పల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని పంతంగి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కార్యక్రమంలో గంగదేవి సైదులు, అంతటి అశోక్, ఆర్.శ్రీకాంత్, ఎస్.శ్రీకాంత్, నర్సింహ, మధు, బుచ్చిరెడ్డి, మల్లయ్య, మధార్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

శంఖారావం సభను జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో ఈ నెల 3న నిర్వహించనున్న పద్మశాలీ శంఖారావం బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలంగాణ పద్మశాలీ ప్రాంత యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతకింది కిరణ్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో బహిరంగ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వేశాల మురళి, భాస్కర్, వెంకటేశం, ప్రవీణ్, మధుసూధన్ పాల్గొన్నారు.

భువనగిరి : ఈ నెల 3న హైదరాబాద్ లోని సరూర్ నగర్‌లో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న పద్మశాలీ శంఖారావం వాల్ పోస్టర్‌ను శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలోని శివసాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ, మండల బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి, గంజి బాలనరసింహ, జెల్ల నరేందర్, కందగట్ల వెంకటేశం,అయిటి పాముల ప్రభాకర్, సీత శంకర్, ఏలె కిష్టయ్య, నాగేశ్వర్, గంజి సత్తయ్య, మిరియాల ఆంజనేయులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

సంస్థాన్ నారాయణపురం: ఈ నెల 3న హైదారాబాద్‌లో నిర్వహించనున్న పద్మశాలీ శంఖారావం సభ పోస్టర్‌ను శుక్రవారం పుట్టపాక గ్రామంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సామల భాస్కర్, విజయలక్ష్మి, గజం పుష్పలత, హనుమంత్ భావనరుషి, భిక్షమయ్య, సత్యనారాయణ, వెంకటేశం, వెంకట్రావు, చంద్రమౌళి, భద్రయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

తుర్కపల్లి: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జయం ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బోరెడ్డి జ్యోతిఅయోధ్య రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ మాట్లాడుతూ గంధమల్ల ప్రాజెక్ట్ నిర్మిస్తామని హామీ ఇచ్చి తొమ్మిదేళ్లవుతున్నా ఇప్పటివరకు ప్రాజెక్టుపై ఎటువంటి స్పష్టత లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్యరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేశ్‌గౌడ్, సర్పంచ్ బానోత్ బిచ్చు నాయక్, ఎంపీటీసీ బోరెడ్డి వనజ హన్మంత్‌రెడ్డి, కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, ఎలగల రాజయ్య, రాజేశ్‌నాయక్, సత్యనారాయణ, అశోక్ , బండారి శ్రీనివాస్, రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంజీవరెడ్డి

సంక్షిప్త సమాచారం

గౌరవ వేతనం పెంచడం హర్షణీయం

అడ్డగూడూరు : ధూప దీప నైవేధ్య అర్చకులకు వేతనాలు పెంచడం హర్షణీయమని అడ్డగూడూరు, మోత్కూర్, అత్మకూరు మండాలాల అర్చకుల సంఘం కాశీ వెంకటేశ్వర్యశర్మ, ప్రధాన కార్యదర్శి వల్లంభట్ల శ్రీనివాస శర్మ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంటోజు వెంకటాచార్యులు, సీతారామ శర్మ, జైయసూర్యశర్మ విశాలాక్షి పాల్గొన్నారు.

వైఎస్ఆర్ వర్ధంతిని జయప్రదం చేయాలి

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

మోటకొండూరు : మండలంలోని కాటెపల్లి గ్రామానికి చెందిన గంధమల్ల రేఖరాణి మృతి చెందింది. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ. 10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య, సర్పంచ్ మంత్రి రాజు, నాయకులు బాలరాజు, నాగిరెడ్డి పాల్గొన్నారు.

అమృతకు పలువురి నివాళి

భువనగిరి : టీడీపీ నాయకుడు కుందారపు కృష్ణాచారి సతీమణి అమృత శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు అనిల్‌కుమార్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ వేర్వేరుగా అమృత మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కౌన్సిలర్ జనగాం కవితా నర్సింహ చారి, రాజా చారి, సిలువేరు కాశీనాథ్, బంటు వెంకటేశ్వర్, ఐలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన స్వర్ణకార సంఘం నాయకులు

భువనగిరి : వలిగొండ మండల కేంద్రంలో స్వర్ణకార సంఘం భవన నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్వర్ణకార సంఘం నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మె లింగ స్వామి, నామాల ఉప్పలయ్య, చిట్టోజు వెంకట నారాయణ, దాసోజు విట్టల్, దాసోజు శ్రీనివాస చారి, సత్యనారాయణ, స్వామి, నర్సింహ చారి, వెంకన్న పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

భువనగిరి : సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్(జీటీఏ) జిల్లా అధ్యక్షుడు పాశం కృష్ణామూర్తి అన్నారు. పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..

భువనగిరిటౌన్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ పీఆర్‌టీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు జాలిగామ రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు మంద సోమరాజు, అడ్డగూడూరు మండలశాఖ అధ్యక్షుడు కూరాకుల రవీందర్, మోట కొండూరు మండల శాఖ అధ్యక్షులు గడసంతల మధుసూదన్, పాకాల ఇస్తారి. ఉపాధ్యాయులు స్టాలిన్ బాబు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీయూ ఆధ్వర్యంలో..

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్‌టీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సదానందం మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సం జిల్లా అధ్యక్షుడు జంగయ్య, రమేష్, శ్రీనివాస్, కలీముద్దిన్, నగేష్ పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌టీయూ నాయకులు

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

చౌటుప్పల్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో శుక్రవారం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోటె సత్తయ్య, బీమీడి ఉపేందర్, నర్సయ్య, రేగట్టె రాజిరెడ్డి, నర్సింహ్మారావు, లింగాచారి, మోహన్‌రావు, చంద్రశేఖర్, కృష్ణ, నాగమణి, గీతాంజలి, తేజ పాల్గొన్నారు.

ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరిటౌన్ : బీసీల కోసం తన టికెట్ త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని బొమ్మాయిపల్లిలో ఎంపీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సిరెడ్డి, జంగాలు, మధు, కృష్ణ, శివశంకర్, ప్రసాద్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రాపటానికి..

సంస్థాన్ నారాయణపురం: వీఓఏలకు వేతనాలు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్య, పార్వతి, పద్మ, సత్యనారాయణ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

రాజాపేట : మండలంలోని సింగారం గ్రామానికి చెందిన బత్తుల సత్తయ్య మృతి చెందాడు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులకు రూ. 55వేల వరకు ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్ల కర్ణాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, మదర్‌డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, భాస్కర్ గౌడ్, ఎంతోష్ గౌడ్, వెంకటేశం పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న తాటి నరేందర్ వైద్య ఖర్చుల కోసం ఇడెం స్వరూప స్మారక సేవాసంస్థ అధ్యక్షుడు ఇడెం శ్రీనివాస్ శుక్రవారం రూ. 15వేల ఆర్థికసాయం అందజేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

యాదగిరిగుట్ట: పట్టణంలోని శుభోదయ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన 2001–02 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాంటెండెంట్ స్వామిగౌడ్, ఉపాధ్యాయులు నాగమణి, కోట దశరథ, బిక్షపతి, రహీం, బోదనం నరేందర్, బబ్బూరి శంకర్, మల్లిఖార్జున్, ముద్దసాని ఉపేందర్, ప్రవీణ్‌కుమార్, నరేష్, అరుణ, పుష్ప, సంతోష తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎంలో పని చేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలి

భువనగిరిటౌన్ : నేషనల్ హెల్త్ మిషన్ స్కీం లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేసీఆర్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేస్తానని చెప్పి, నేటికీ దశబ్ద కాలం పూర్తవుతున్న ఆ హామీ నెరవేరాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కామ్రాన్, దుర్గ, వినోద్, మధు, శ్రీదేవి, శిరీష, రమేష్, శ్రీనివాస్, సరిత, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు

ఫర్నిచర్, ఆట వస్తువుల బహూకరణ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 17వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రానికి మున్సిపల్ కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ శుక్రవారం ఫర్నిచర్, ఆట వస్తువులను బహూకరించారు. దివంగత మాజీ వార్డు సభ్యురాలు గోపగోని సుజాత జ్ఞాపకార్థం సామగ్రి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సుజాత, పద్మ, ఆశ అనిత, ఖయ్యూం పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేత

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని సాంఘిక గు రుకుల పాఠశాల విద్యార్థులకు అన్నపూర్ణ ఫౌండేషన్ చైర్మన్ బాబుమహాజన్ నీట్ ,ఐఐటీ, ఎంసెట్ పుస్తకాల అందజేశారు. కా ర్యక్రమంలో సబ్బురూప, బుర్రు అనిల్ కుమార్, బాలెంల అనవింద్, బండి నరేష్, అరవింద్ పాల్గొన్నారు.

స్కావెంజర్లకు గౌరవ వేతనం అందజేత

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తున్న స్కావెంజర్లకు రూ.2 వేల గౌరవ వేతనాన్ని శుక్రవారం పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, డివైన్ గ్రేస్ ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మరియన్న, సి.హెచ్.బాలరాజు, అనిల్‌కుమార్, శ్యామల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.